APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 57 | జులై 19 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## బండి సంజయ్, ఈటల మధ్య కుదిరిన సయోధ్య

హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. భేటీ అనంతరం మీడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు.

## తీవ్ర విషాదం.. చేపల వేటకు వెళ్లి ఐదుగురి మృతి..


పోలవరం జిల్లా: ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిని ఊకె సుశీల(37), ఊకె లక్ష్మి(37), తుర్రం భారతి(40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేశ్ (38)గా పోలీసులు గుర్తించారు. వారంతా గొమ్ము కొత్తగూడెం గ్రామ వాసులుగా వెల్లడించారు. బాధితులంతా చేపలు పట్టేందుకు గోదావరి నదిలోకి వెళ్లారు. అయితే, ప్రమాదవశాత్తూ వారంతా గల్లంతయ్యారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. స్థానికుల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి వారిని విగత జీవులుగా బయటకు తీశారు. ఈ ఘటనతో గొమ్ము కొత్తగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాల సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## భారత్ మరిన్ని విజయాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: సీఎం చంద్రబాబు




అమరావతి : 'విక్రమ్-1' రాకెట్ తొలి ప్రయోగంలోనే విజయం సాధించడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్, ఎన్ఎస్ఐఎల్‌లకు ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. విక్రమ్-1 తొలి ప్రయోగంలోనే విజయవంతంగా కక్ష్యలోకి చేరడంతో భారత్ మరో చారిత్రక మైలురాయిని అధిగమించిందన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ దేశాలతో పోటీపడే స్థాయికి భారత ప్రైవేటు అంతరిక్ష రంగం ఎదిగిందని ఈ విజయం నిరూపించిందని వెల్లడించారు. ఇది భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన యుగానికి నాంది అని పేర్కొన్నారు. శాస్త్రీయ సంస్థల సామర్థ్యం, భారతీయ పారిశ్రామికవేత్తల సృజనాత్మకత కలిసినప్పుడు ఆవిష్కరణలకు కొత్త హద్దులు ఏర్పడతాయని ఈ ఘన విజయం చాటిచెప్పిందని సీఎం తెలిపారు. స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్, ఎన్ఎస్ఐఎల్ సహా ఈ విజయాన్ని సాకారం చేసిన వేలాదిమంది శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, భాగస్వామ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ విజయం ప్రతి భారతీయుడు గర్వపడే క్షణమన్నారు. భావితరాల యువ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. నక్షత్రాల వైపుగా భారత్ సాగిస్తున్న ప్రస్థానం మరిన్ని విజయాలతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## అనుమానిత ఉగ్రవాదుల కేసులో ఏటీఎస్ సంచలన విషయాలు వెల్లడి..



అహ్మదాబాద్: గుజరాత్‌లో శుక్రవారం జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏటీఎస్ తాజాగా సంచలన విషయాలను వెల్లడించింది. దేశంలో భారీ దాడులకు నిందితులు పథకం రచించినట్లు తెలుపుతూ.. కేసు దర్యాప్తునకు సంబంధించిన పలు కీలక విషయాలను వెల్లడించింది. అరెస్టయిన నిందితుల్లో ఇద్దరు జమ్మూకశ్మీర్‌కు వెళ్లి శిక్షణ తీసుకున్నట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు. ఏకే-47 అసాల్ట్ రైఫిల్ వినియోగం, పేలుడు పదార్థాలు, విషవాయువుల తయారీ సహా మొత్తం 40 రకాల ఉగ్ర నైపుణ్యాల్లో శిక్షణ తీసుకున్నట్లు వెల్లడించారు. వీటిల్లో ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన బాంబుల తయారీతో పాటు, సాధారణ సేంద్రియ పదార్థాలను ఉపయోగించి ప్రాణాంతక కార్బన్ మోనాక్సైడ్ వాయువును తయారు చేసే విధానాలనూ వీరు నేర్చుకున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న అబ్దుల్లా అనే హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ ఉగ్ర మాడ్యూల్ కార్యకలాపాలు సాగినట్లు ఏటీఎస్ అధికారులు గుర్తించామన్నారు. స్థానికంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు నిందితులు వడోదరకు వెళ్లి ఓ కశ్మీరీ యువకుడిని సంప్రదించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ ఉగ్రకార్యకలాపాలకు అవసరమైన లాజిస్టిక్ ఏర్పాట్లలో భాగంగానే ఈ సమావేశం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. మరోవైపు, ఈ ఉగ్ర ముఠా ఇప్పటికే ఎనిమిది వేర్వేరు ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షల అనంతరం సోడియం ఫాస్ఫేట్, వైర్లు తదితర కీలక సామగ్రిని చెత్తకుండీల్లో పడేసినట్లు గుర్తించామన్నారు. ఫోరెన్సిక్ బృందాలు వాటిని స్వాధీనం చేసుకుని శాస్త్రీయ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, విదేశీ హ్యాండ్లర్ నుంచి రూ.3 లక్షల నిధులు అందుకున్న నిందితులు.. ఓ కారు, ద్విచక్రవాహనాన్ని కొనుగోలు చేసి రెక్కీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లోని గార్డెన్ తరహా హోటల్‌ను ప్రధాన లక్ష్యంగా ఎంచుకుని పేలుళ్లు జరిపేందుకు ప్రణాళిక వేసినట్లు వివరించారు. ఈ మేరకు నిందితులు హోటల్‌ను పరిశీలిస్తున్న సమయంలోనే ఏటీఎస్ వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితుల స్థావరాలపై నిర్వహించిన సోదాల్లో 43 జిహాదీ పుస్తకాలు, డిజిటల్ మాన్యువల్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఖడియాసన్‌లోని ఓ మదర్సాలో ప్రధాన నిందితుడు అమీన్ షేరా యువతను తీవ్రవాద భావజాలం వైపు ఆకర్షించేందుకు వీటిని ఉపయోగిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ కేసులో విదేశీ ఉగ్ర సంస్థలతో ఉన్న సంబంధాలు, నిధుల లావాదేవీలు, స్థానికంగా సహకరించిన వ్యక్తుల పాత్రపైనా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. వివరాలు వెల్లడించిన అనంతరం నిందితులను మెహసానా జిల్లాలోని కడి కోర్టులో ఏటీఎస్ అధికారులు హాజరుపరిచారు.

# భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర



భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం సరికొత్త మైలురాయిని అందుకుంది. దేశీయ స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ పూర్తి స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన తొలి ఆర్బిటల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1' శనివారం విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రభుత్వ సంస్థ అయిన ఇస్రో ఆధిపత్యం వహించిన ఆర్బిటల్ ప్రయోగాల్లో తొలిసారి ఒక ప్రైవేట్ భారతీయ సంస్థ తన సత్తా చాటుతూ అంతర్జాతీయ స్పేస్ మార్కెట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. 'ధరణి'పై ఫోరెన్సిక్ ఆడిట్ సాంకేతిక లోపాలను అధిగమించి.. విజయ తీరాలకు! శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు విక్రమ్-1 నింగిలోకి ప్రయాణమైంది. వాస్తవానికి ఈ ప్రయోగాన్ని ఉదయం 11:30 గంటలకే చేపట్టాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో ఇంధన వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా ప్రయోగాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. అయినప్పటికీ స్కైరూట్, ఇస్రో శాస్త్రవేత్తలు కేవలం 35 నిమిషాల వ్యవధిలోనే ఆ సమస్యను వేగంగా పరిష్కరించి, రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. దాదాపు 20 నిమిషాల ప్రయాణం తర్వాత విక్రమ్-1 రాకెట్ తన పేలోడ్లను నిర్దేశిత కక్ష్యలోకి అత్యంత ఖచ్చితత్వంతో ప్రవేశపెట్టింది. ఈ విజయంతో స్కైరూట్ సంస్థ ఆనందం వ్యక్తం చేస్తూ.. "హెల్లో స్పేస్... విక్రమ్ 1 వచ్చేసింది" అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. 'మిషన్ ఆగమన్'తో ప్రైవేట్ యుగం ప్రారంభం స్కైరూట్ ఈ చారిత్రక ప్రయోగానికి 'మిషన్ ఆగమన్' అని పేరు పెట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ పేరును ఎంపిక చేశారు. ఈ మిషన్ ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో పాటు, స్కైరూట్ సొంతంగా రూపొందించిన 'స్కోప్' పేలోడ్‌ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష వాతావరణంలో పరీక్షించి కీలక సమాచారాన్ని సేకరించనున్నారు. ఇది భవిష్యత్ వాణిజ్య ప్రయోగాలకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఆకర్షణీయంగా నిలిచిన ప్రత్యేక పేలోడ్లు విక్రమ్-1 రాకెట్ కేవలం ఉపగ్రహాలనే కాకుండా కొన్ని చారిత్రక, ప్రత్యేక వస్తువులను కూడా రోదసిలోకి తీసుకెళ్లింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వహస్తాలతో రాసిన 'వందే మాతరం' పోస్టుకార్డు ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాస్మోస్ డైమండ్స్ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్. విక్రమ్-1 సూక్ష్మ ప్రతిరూపంపై భారత శాస్త్ర ప్రపంచ మార్గదర్శకులైన సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంల చిత్రాలను చెక్కారు. స్కైరూట్ బృందం, ఇస్రో మాజీ ఛైర్మన్లు, ప్రముఖ శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్టుకార్డులను ఒక ప్రత్యేక బాక్స్‌లో భద్రపరిచి రోదసిలోకి పంపారు.¬ూశ్రీంశీ =ముఽ - రియల్ 'ఒకే ఒక్కడు'.. తమిళనాడులో దళపతి మార్క్ మాస్ రూలింగ్! 2022లో 'విక్రమ్-ఎస్' ద్వారా దేశంలోనే తొలి ప్రైవేట్ సబ్‌ఆర్బిటల్ రాకెట్‌ను ప్రయోగించిన స్కైరూట్.. ఇప్పుడు 'విక్రమ్-1' ద్వారా తొలి ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగాన్ని కూడా విజయవంతం చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రత్యక్షంగా వీక్షించిన మంత్రి నారా లోకేశ్ ఈ చారిత్రక ఘట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాంశ్‌తో కలిసి శ్రీహరికోటలోని ఇస్రో గ్యాలరీ నుండి ప్రత్యక్షంగా వీక్షించారు. రాకెట్ విజయవంతంగా దూసుకెళ్లిన అనంతరం ఆయన శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విక్రమ్-1 విజయంతో గ్లోబల్ స్పేస్ మార్కెట్‌లో చిన్న ఉపగ్రహాల వాణిజ్య ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా భారత్ నిలవనుంది. అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రైవేట్ కంపెనీలకు బిలియన్ డాలర్ల వ్యాపార అవకాశాలు తలుపు తట్టేందుకు ఈ ప్రయోగం ఒక గట్టి పునాదిగా నిలిచింది.

## గోదావరి నదిలో ఐదుగురి మృతిపై సీఎం, డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి



అమరావతి : పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృత్యువాత పడటం తీవ్ర విచారకరమని సీఎం అన్నారు. ఈ ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెంకు చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేష్ అనే ఐదుగురు చేపలవేటకు వెళ్లి మరణించినట్లు అధికారులు నివేదిక ఇచ్చారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉండాలని.. అవసరమైన సహాయ సహకారాలు తక్షణమే అందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. పోలవరం జిల్లా ఏటపాక మండల పరిధిలోని గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి చెందిన ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోలవరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశామని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

### సమగ్ర దర్యాప్తు చేపట్టాలి.. హోంమంత్రి ఆదేశం

పోలవరం జిల్లా ఎటపాక మండలంలో గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతిచెందిన ఐదుగురి కుటుంబాలకు హోంమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ చర్యలు అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆకాంక్షించారు.

## ఇంగ్లండ్‌తో తుది వన్డేకు భారత్ సిద్ధం.. లార్డ్స్ గడ్డపై రికార్డు మారేనా?

భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న మూడు మ్యాచల వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. సిరీస్ విజేత ఎవరో తేల్చే మూడో, చివరి వన్డేకు క్రికెట్ మక్కాగా పేరొందిన లండన్‌లోని చారిత్రాత్మక 'లార్డ్స్' మైదానం వేదికగా నిలవనుంది. ఇప్పటికే బర్మింగ్‌హామ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత్ ఘనవిజయం సాధించగా, కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ పుంజుకుని విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం సిరీస్ 1-1తో సమం కావడంతో,లార్డ్స్ వేదికగా జరగనున్న మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది. లార్డ్స్ మైదానంలో టీమిండియా వన్డే ట్రాక్ రికార్డు పరిశీలిస్తే మిశ్రమంగా ఉంది. ఇక్కడ భారత్ ఇప్పటివరకు ఆడిన 9 వన్డే మ్యాచ్‌ల్లో కేవలం 3 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించగా 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఈ చారిత్రాత్మక వేదికపై ప్రతికూల రికార్డు ఉన్నప్పటికీ ప్రస్తుత ఫామ్ దృష్ట్యా గిల్ సేన సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. 1983 ప్రపంచకప్ చారిత్రాత్మక విజయం, 2002 నాట్‌వెస్ట్ సిరీస్ వంటి చిరస్మరణీయ విజయాలు ఈ లార్డ్స్ గడ్డపైనే సాధించింది. ఈ నేపథ్యంలో భారత జట్టు అదే ఉత్సాహంతో బరిలోకి దిగనుంది. మరి ఈ ప్రతిష్ఠాత్మక పోరులో 'మెన్ ఇన్ బ్లూ' పాత రికార్డులను తిరగరాసి సిరీస్ ట్రోఫీని ముద్దాడుతుందో లేదో తెలియాలంటే రేపటి(జులై 19) వరకు ఎదురు చూడాల్సిందే.

# పార్లమెంటు అష్టదిగ్బంధం..

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జులై 20వ తేదీ నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. అయితే.. గతానికి భిన్నంగా ఒకరకంగా ఇప్పటి వరకు ఎప్పుడూ జరగని విధంగా భద్రతా సిబ్బంది పార్లమెంటును అష్టదిగ్బంధం చేశాయి. దీనికి సంబంధించి పార్లమెంటు నుంచే ప్రత్యేక ఆదేశాలు వచ్చాయని భద్రతా సిబ్బంది చెబుతున్నారు. వాస్తవానికి పార్లమెంటుకు మూడు అంచెల్లో భద్రత ఉంటుంది. ఇప్పుడు దీనిని ఏకంగా ఆరు అంచెలకు పెంచడం గమనార్హం. 1) పార్లమెంటు ప్రాంగణంలో భద్రత. 2) పార్కింగ్, ప్రవేశ మార్గాల్లో కఠిన భద్రత. 3) పార్లమెంటు చుట్టూ ఉండే భద్రత. ఈ మూడు సర్వసాధారణంగా ఉంటాయి. అయితే.. ఇప్పుడు వీటితో పాటు.. పార్లమెంటుకు అర కిలో మీటరు దూరంలో ఉన్న ప్రాంతాన్ని భద్రతా బలగాలు తమ అధీనంలోకి తీసుకున్నాయి. సాధారణ పౌరులు, వాహనాలను వేరే మార్గాల్లోకి మళ్లించాలని ఆదేశాలు అందినట్టు ఢిల్లీ పోలీసు కమిషనర్ పేర్కొన్నారు. అంటే.. పార్లమెంటు చుట్టు పక్కల కాదు.. అరకిలో మీటరు దూరంలో ఎవరూ ప్రయాణించేందుకు, కనీసం నడిచి కూడా వెళ్లేందుకు అవకాశం లేదు. అలాగే.. ఎలాంటి డ్రోన్లను ఎగురవేయరాదని ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చారు. అలానే.. మీడియా పాస్‌ను మరింత కఠినతరం చేయడం గమనార్హం. ఇలా.. పార్లమెంటును అష్టదిగ్బంధనం చేయడం ఇదే తొలిసారి అని సీనియర్ జర్నలిస్టులు చెబుతున్నారు. అయితే.. ప్రస్తుతం దీనిపై ప్రభుత్వ వాదన ఒకరకంగా ఉంటే.. విశ్లేషణలు మరో విధంగా ఉన్నాయి. ప్రభుత్వ వాదన ప్రకారం.. ఉగ్రవాద ముప్పు పొంచి ఉ ందన్న హెచ్చరికలు ఉన్నాయని అందుకే ఇలా భద్రత కల్పిస్తున్నామని చెబుతోంది. అయితే.. ఈ వ్యవహారంపై విశ్లేషకుల అభిప్రాయం భిన్నంగా ఉంది. కాక్రోచ్ జనతా పార్టీ పార్లమెంటు వరకు చేపట్టి పాదయాత్రతో పాటు.. మహారాష్ట్ర, పంజాబ్ రైతులు గిట్టుబాటు ధరల కోసం చేపట్టిన ఉద్యమాలు కూడా పార్లమెంటుకు తాకవచ్చన్న కారణంగానే ప్రభుత్వం ముందస్తు అష్టదిగ్బంధం చేసిందని అంటున్నారు. ఇక, పార్లమెంటులో కొత్త నిబంధనలు తీసుకువచ్చారు. పార్లమెంటు పరిధిలో నిరసనలు, ధర్నాలు, చివరకు ప్లకార్డుల ప్రదర్శనలను కూడా నిషేధించారు. అంతేకాదు.. ఎంపీలు సైతం.. కెమెరాలు ఉన్న గాడ్జెట్స్‌ను తీసురాకూడదని నిబంధనల్లో పేర్కొనడం



గమనార్హం. దీనిపై అనేక విమర్శలు వస్తున్నా.. ప్రభుత్వం మాత్రం సమర్థించుకుంటోంది.

## రౌడీయిజం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను: సీఎం చంద్రబాబు

కృష్ణా జిల్లా, : రౌడీయిజం చేస్తే ఎవరినీ వదిలిపెట్టనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. శనివారం గుడివాడలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అమృత్ 2.0 AIUDF శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. స్వర్ణ పంచాయతీ ఉద్యోగులకు స్వచ్ఛ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. గొడ్డలి పార్టీతో పెద్ద సమస్య వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో కొందరు క్రిమినల్స్‌గా మారారని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి కొడుకు యాక్సిడెంట్ చేస్తే ఓ వ్యక్తి చనిపోయాడని తెలిపారు. పోస్టర్లు, కటౌట్‌లకు పొట్టేళ్లను బలి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ లక్ష్యం ప్రజలను దోపిడీ చేయడమేనని విమర్శించారు. తన జీవితంలో ఇలాంటి రాజకీయాలు చూడలేదని అన్నారు. ప్రజల జీవితాలతో ఆడుకుంటే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాలుష్యం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చెత్త నిర్వహణలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని సూచించారు. ఇంట్లోనే తడి, పొడి చెత్తలను వేరు చేసుకోవాలని తెలిపారు. తడి చెత్తను కంపోస్ట్‌గా తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏపీలో అక్టోబర్ 2వ తేదీ నాటికి చెత్తలేకుండా చేస్తామని చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం కింద డబ్బులు వేస్తామని వెల్లడించారు. అంగన్ వాడీ కార్యకర్తలు, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో పనిచేసే కార్మికులకు తల్లికి వందనం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పట్టిసీమ నిర్మిస్తుంటే చాలామంది వ్యతిరేకించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 12 నెలల్లో పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీళ్లు ఇచ్చామని అన్నారు. ఇప్పటి వరకు 450 టీఎంసీలు తీసుకువచ్చామని తెలిపారు. పోలవరం ఏపీకి జీవనాడి అని ఉద్ఘాటించారు. పోలవరం పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 2027 మార్చి నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తానని చెప్పారు. నదులన్నీ అనుసంధానం చేస్తామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని వెల్లడించారు. ముందుచూపుతోనే ప్రకృతి సేద్యాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఆక్వా రంగానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పొగాకు రైతులను కూడా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నిబంధనలు ఉల్లంగించి తిరుగుతున్న క్వారీ లారీలు




గోకవరం జూలై 18 జిఎస్బి వార్త : ఏజెన్సీ ముఖ ద్వారమైన గోకవరం మీదుగా ఏజెన్సీ ప్రాంతాల నుంచి భారీ వాహనాల్లో పరిమితికి మించి క్వారీ బండ్రాళ్లను క్లస్టర్లకు తరలిస్తున్నారని గోకవరశీగ్రామస్తలు ఆరో పి స్తున్నారు. క్వారీ లారీల రాకపోకల వల్ల రద్దీగా ఉండేగోకవరం మెయిన్ రోడ్డులో ప్రమాదాలు జరిగేఅవకాశం ఉందని బైకులు ఇతర వాహనాల మీద తిరిగే ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. క్వారీ రీ లారీల ని యం త్ర నకు చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని ప లువ రు స్థానికుల ఆరోపిస్తున్నారు

## అక్రమంగా చెరువులో మట్టి తవ్వకాలు

### చెరువును కబళిస్తున్న మట్టి మాఫియా... నిబంధనలకు నీళ్లొదిలిన అధికారులు



గోకవరం జూలై 18 జిఎస్బి వార్త : ప్రభుత్వ ఆస్తిపై కన్నేసిన మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిబంధనలను బేఖాతరు చేసి కొత్తపల్లి గ్రామం చివర ఉన్న ప్రభుత్వ చెరువులో యథేచ్ఛగా జేజదీలతో మట్టి తవ్వకాలు జరుపుతున్న దృశ్యాలు స్థానికుల కెమెరాకు చిక్కాయి. గత కొన్ని రోజులుగా తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో జేజదీ, ట్రాక్టర్లతో వచ్చి చెరువు మట్టిని తవ్వి ట్రాలీలకు ఎక్కించి తరలిస్తున్నారు. ఫోటోల్లో కనిపిస్తున్నట్లుగా యంత్రాలతో పెద్ద పెద్ద గుంతలు తీసి మట్టిని అమ్ముకుంటున్నారు. పర్యావరణానికి, రైతాంగానికి పెను ప్రమాదం చెరువు మట్టిని ఇష్టానుసారం తవ్వేయడంతో నీటి నిల్వ సామర్థ్యం పూర్తిగా దెబ్బతింటుంది. దీనివల్ల రాబోయే వర్షాకాలంలో కొత్తపల్లి, చుట్టుపక్కల గ్రామాల్లోని వేలాది ఎకరాల ఆయకట్టుకు నీరు అందకుండా పోయే ప్రమాదం ఉంది. అంతేకాదు, భూగర్భ జలాలు అడుగంటి తాగునీటి సమస్య కూడా తలెత్తనుంది. "చెరువే మా ప్రాణం. దాన్ని నాశనం చేస్తే మా బతుకులు ఏమైపోవాలి? ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. రాజకీయ నాయకుల అండతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయి సమాచారం అధికారుల నిర్లక్ష్యమే కారణమా మట్టి అక్రమ తరలింపుపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. గోకవరం రెవెన్యూ, మైన్స్, ఇరిగేషన్ శాఖ అధికారుల అలసత్వం వల్లే ఇలాంటి అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులపై వెంటనే కేసులు నమోదు చేసి, ఉపయోగిస్తున్న జేజదీ, వాహనాలను సీజ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువును యథాపూర్వ స్థితికి తీసుకురావాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పర్వువురు కోరుతున్నారు

## ఆర్టీసీ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### మూతపడిన డిపోలు పునఃప్రారంభం, ఎలక్ట్రిక్ బస్సులు సిబ్బందితోనే నడిపిస్తామని హామీ



జగ్గంపేట, జూలై 18 జి ఎస్ బి వార్త : రెండవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు ఏలేశ్వరం డిపో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి రిప్రజెంటేషన్ లేఖ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎలక్ట్రిక్ బస్సుల అమలు, స్త్రీ శక్తి పథకం అమలులో తలెత్తుతున్న ఇబ్బందులు, ఆర్టీసీ సిబ్బంది సమస్యలను పూర్తిగా వివరించాము. మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఆర్టీసీ సిబ్బందితోనే ఎలక్ట్రిక్ బస్సులు నడిపే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, మూసివేసిన డిపోలను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని. తిరుపతి, శ్రీశైలం బస్సులను ఏలేశ్వరం డిపో నుండే నడిపేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడాలని, విజయవాడకు ఏలేశ్వరం డిపో నుండి నడిచే బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈయు మరియు ఎన్ఎంయు అధ్యక్ష కార్యదర్శులు నానిబాబు, యుబిఎం కుమార్, కెఎస్ కె రావు, వి ఎస్ చలం, ముఖ్య కార్యకర్తలు ఎస్ ఆర్ బాబు, డి ఎస్ రావు, చిన్నబాబు, ఎల్ ఎన్ రావు, ఎల్ వి రమణ, తిరుమాలి నూకరాజు, గంగ, జక్కా శ్రీను, బుర్రా శ్రీను, కె ఏ రావు, సిహెచ్ బాబు పాల్గొన్నారు.

## ముద్రగడ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

జగ్గంపేట, జూలై 18 జి ఎస్ బి వార్త : మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం. మృతి తో వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించిన మాజీ. ఎమ్మెల్యే లు వరుపుల సుబ్బారావు. పర్వత ప్రసాదు. పెండెం దొరబాబు. దారంపూడి చంద్రశేఖర్ రెడ్డి. జ్యోతుల చంటిబాబు. ఎస్ వి ఎస్ వర్మ. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు. పార్టీలకు అతీతంగా ముద్రగడ కుమారులను గిరిబాబు బాలున పరామర్శించారు

## విభిన్నమైన ప్రపంచం రోటరీ: డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



కాకినాడ జులై 18(జిఎస్ బి వార్త) : సేవతోపాటు వ్యక్తిత్వ వికాసం ,ఉత్తమ నాయకత్వ లక్షణాలను అందించేది రోటరీ అని ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ట్రస్ట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం డాక్టర్ మేడపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని రోటరీ అనే అంశంపై సుదీర్ఘంగా విశ్లేషణాత్మకంగా అద్భుతంగా ప్రసంగించారు .పెద్దాపురం ఇండస్ట్రియల్ పార్కులో ల్యాబ్ నోవా మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల శెట్టి సూరిబాబు ను సమావేశానికి క్లబ్ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ తాళ్లూరు శ్రీనివాసరాజు పరిచయం చేయగా క్లబ్ సభ్యత్వ పిన్నును ఐ పి డి జి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అందజేశారు. తిరుమల శెట్టి సూరిబాబును క్లబ్బుకు డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న సిఫార్సు చేశారు. అనంతరం సమావేశంలో ఐపిడి జి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోటరీ సేవలను విస్తరింప చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు .పోలియో నిర్మూల నిమిత్తం రోటరీ చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ శ్రీకాకుళం జిల్లా నుండి కృష్ణాజిల్లా వరకు సుమారు 1700 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించానని అన్నారు .ఆ సమయంలో గ్రామీణ ప్రాంతాల లో పలు పాఠశాలలను సందర్శించడం విద్యార్థులతో సంభాషించిన సమయంలో వారి అవసరాలను గుర్తించడం జరిగిందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి విశ్లేషించారు .ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకు చేసిన కృషి ఫలితంగా పోలియో రహిత దేశంగా భారత్ గుర్తించబడిందని చెప్పారు అయినప్పటికీ ఈ విశేష కృషి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు విద్యార్థులకు తెలియక పోవడం శోచనీయమని ఆయన అన్నారు. రోటరీ లో ఉన్న ఫోర్ వే టెస్ట్ నినాదం లోని అంశాలను ఆచరించిన యడల సక్సెస్ఫుల్ రొటేరియన్ గా గుర్తింపు పొందుతారని ఆయన పలు విషయాలను ప్రస్తావించారు. ప్రస్తుత ప్రపంచానికి ఇందులోనే అంశాలు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు .అదే విధంగా వివిధ అంశాలతో పొందుపరిచిన రోటరీ సెవెన్ ఏరియా లోని అంశాలు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో అమలకు చేయడం ద్వారా సమాజానికి అవసరమైన సేవ చేసిన వారిగా రొటీరియర్లు కీర్తించబడతారని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు .రోటరీ లో ప్రధానంగా ఫ్రెండ్షిప్ మరియు ఫెలోషిప్ కు ప్రాధాన్యత ఉంటుందని దీని ద్వారా ప్రతి ఒక్కరూ తమ తమ రంగాల అభివృద్ధి పాటు ఎథికల్ లీడర్షిప్ గా డెవలప్ అవుతారని చెప్పారు. క్లబ్ కార్యదర్శి వడ్డాది ఆదిత్య మాట్లాడుతూ ఈనెల 22న వేళంగి గ్రామంలో డాక్టర్ బోండా వెంకన్నా రావు (నాయుడు డాక్టర్) పర్యవేక్షణలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రముఖ వైద్యులు ఆధ్వర్యంలో బదిరెడ్డి వెంకన్న సౌజన్యంతో వైద్య శిబిరరం కోఆర్డినేటర్ డాక్టర్ వి ఎన్ వి సతీష్ నేతృత్వంలో 19 మంది ప్రముఖ వైద్యులు పాల్గొంటున్నారని జిఎస్ఎల్ హాస్పటల్ నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు ప్రజలందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు మరియు అదే రోజు మెగా రక్తదాన శిబిరం కూడా నిర్వహించబడుతుంది అనంతరం ఐపీడీజీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్ వి ఎస్ రావు చేతుల మీదుగా క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో క్లబ్బు కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి ,బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సతీష్ ,రోటరీ వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ చోడిశెట్టి పద్దరాజు, రోటరీ వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ చెలికానీ సూర్యరావు క్లబ్ ఉపాధ్యక్షులు బదిరెడ్డి వెంకన్న ప్రముఖ న్యాయవాది నరహరిశెట్టి రవి కృష్ణ తోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## రూ. 1కోటి70 తో రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ పరిధిలోని 49వ డివిజన్ అశోక్ నగర్ నందు ఎస్.వి. రంగారావు విగ్రహం వద్ద నుండి ఇంద్రపాలెం జంక్షన్ వరకు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ. కోటి డెబ్బై లక్షలు (1.70 కోట్లు) వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులకు స్థానిక కూటమి నాయకులు, సంబంధిత అధికారులు శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ముమ్మరంగా అమలు చేస్తున్నటువంటి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కి కృతజ్ఞతలు తెలిపారు. మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నూకల నారాయణ రావు , మార్నీడి సుబ్రహ్మణ్యం , ఇంటి గంగా రాజేష్ , కొల్లబత్తుల అప్పారావు, ఉషా రాణి , కొనాల కృష్ణ , దాది మధు , ముమ్మిడి వాసు , మాగాపు మహేష్ , మల్లిపూడి ఈశ్వర్ , శ్రీరంగం వాసు , తోకల ముఖేష్ , గౌతు చిన్న , రెడ్డి సత్తిబాబు , పరవస్తు పవన్ , గంగమళ్ల సత్తిరాజు , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలపై కమిషనర్ పరిశీలన

సామర్లకోట, జూలై 18, జి ఎస్ బి వార్త : శనివారం తెల్లవారు జామున నుండి కురిసిన వర్షానికి 31వ వార్డు భాస్కర్ నగర్, ఇంకా పలు ప్రాంతాల్లో నెలకొన్న డ్రెయినేజీ సమస్య కారణంగా ఇళ్ళ మధ్యకువర్షపు నీరు చేరుకోవడంతో దానిపై పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ ఫిర్యాదుతో డ్రైన్ సమస్య ఉన్న చోటికి మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు వారి ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిపై ఆయన స్పందించి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని రప్పించి ప్రజల సమస్యను పరిష్కరించే చర్యలు కమిషనర్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ మహంకాళి వెంకట గణేష్, బూత్ ఇంచార్జ్ యండమూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రూ. 75.19 కోట్లతో అమృత 2.0 పథకానికి శంకుస్థాపనలు



సామర్లకోట/పెద్దాపురం, జూలై 18, జి ఎస్ బి వార్త : సామర్లకోట, పెద్దాపురం మున్సిపాలిటీల్లో త్రాగు నీటి సరఫరా వ్యవస్థ ను బలోపేతంచేసి పట్టణములో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేయాలని సమగ్ర ప్రణాళికా నివేదికను కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకము క్రింద రూ. 75.19 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ లు శనివారం ప్రారంభించారు. తొలత సామర్లకోట మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు ఆధ్వర్యంలో రూ. 38.98 కోట్ల వ్యయముతో చేపట్టనున్న పనులకు స్థానిక మాజేటి నగర్ లో ఎమ్మెల్యే, రంగనాగ్ లు కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం పెద్దాపురం మున్సిపాలిటీలో రూ. 36.21 కోట్లతో చేపట్టే పైపులైను పనులకు ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్, రంగనాగ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వలన సామర్లకోట, పెద్దాపురం మున్సిపాలిటీ ల ప్రజలకు నేరుగా ఏలేరు జలాలు త్రాగునీరుగా అందుతుందన్నారు. ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు జరుగుతుందన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కల నెరవేరుతున్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, సరోజ వాసు, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రత్నమణి, మున్సిపల్ కమిషనర్ లు ఎన్.కనకరావు, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పైణ్ణి శ్రీనివాస్, గోల్తి సత్యనారాయణ, తాతపూడి అరుణ్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర పట్టణాలుగా తీర్చి దిద్దటమే లక్ష్యం




సామర్లకోట, జూలై 18, జి ఎస్ బి వార్త : పరిశుభ్రమైన, పచ్చని మరియు సుస్థిరమైన పట్టణాలుగా మున్సిపాలిటీలను తీర్చిదిద్దడమే "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ముఖ్య ఉద్దేశమని సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాన్ని సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పౌరులు, అధికారులు, నాయకులచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తెదేపా పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు సరోజ వాసు లు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను సాధించడంలో పౌరుల పాత్ర ఎంతగానో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి రత్నమణి, మాజీ కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు గోల్తి సత్యనారాయణ, నమ్మి శ్రీనివాస్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు



పెద్దాపురం, జూలై 18, జి ఎస్ బి వార్త : పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మ వారి ఆషాఢ మాస మహోత్సవాల్లో భాగముగా పెద్దాపురం పట్టణంలో ఆదివారం భక్తుల దర్శనం, తదుపరి బారీ జాతర జరగనున్న సందర్భంగా పెద్దాపురం పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటున్నట్టు పెద్దాపురం సిఐ వై ఆర్ కె శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన తెలుపుతూ స్థానిక గుర్రాల సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ఉన్న రోడ్లో ఎటువంటి టిప్పర్లు, లారీలు, ఇతర గూడ్స్ వాహనాలు అనుమతించబడవన్నారు. టిప్పర్ల డ్రైవర్ లు, యజమానులు లారీలు, ఇతర గూడ్స్ వాహన యజమానులు గుర్రాల సెంటర్ నుండి పాండవులు మెట్ట మీదుగా ఏ డి బి రోడ్ లోనికి ప్రవేశించి వెళ్లాలన్నారు. అలాగే కాకినాడ వైపు నుండి వచ్చే వాహనాలు కూడా సామర్లకోట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి ఎడిబీ రోడ్డులో ప్రయాణించాలని సిఐ తెలిపారు.

## రైల్వే స్టేషన్లో రైల్వే చీఫ్ ఆపరేషన్ మేనేజర్ తనిఖీలు



సామర్లకోట, జూలై 18, జి ఎస్ బి వార్త : సామర్లకోట రైల్వే స్టేషన్లో దక్షిణ కోస్తా రైల్వే విశాఖపట్నం ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్ (ఐఆర్టిఎస్) శనివారం సామర్లకోట రైల్వే స్టేషన్ ను సందర్శించి స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, గూడ్స్ షెడ్, స్టేషన్ మాస్టర్ కార్యాలయాలను తనిఖీ చేసారు. అభివృద్ధి పనులను ఆలస్యం కాకుండా పూర్తిచేయాలని, ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని రైల్వే స్టేషన్ అధికారులను ఆయన ఆదేశించారు. తనిఖీల లో భాగంగా ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్తో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ సురేష్ రెడ్డి, కాకినాడ ఏరియా ఆఫీసర్ అంజనీ కుమార్ సిన్హా, స్టేషన్ మేనేజర్ రమేష్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లు గిరి, ఫణి కుమార్, శ్రీనివాస్, డిప్యూటీ స్టేషన్ మేనేజర్ అనంతలక్ష్మి, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (వర్క్స్) మధు ,చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ మధు, చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, చీఫ్ గూడ్స్ సూపర్వైజర్ ఆలీ, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (సిగ్నల్) చిరంజీవి, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (టెలికామ్) రామక్రిష్ణ, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (ఓహేసి) శివ, చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ రాజు, టిక్కెట్ చెకింగ్ ఇన్స్పెక్టర్ రమణ, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఆర్పీఎఫ్) జీవరత్నం పాల్గొనగా వారికి వినీత్ కుమార్ పలు సూచనలు చేశారు. తనిఖీలలో భాగంగా సామర్లకోట రైల్వే స్టేషన్ కు విచ్చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్ కు తొలుత రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) యుగానికి విద్యార్థులు సన్నద్ధం కావాలి

### జేఎన్టీయూ మాజీ వీసీ డాక్టర్ మురళీకృష్ణ










కాకినాడ సిటీ జూలై 18 జి ఎస్ బి వార్త : మారుతున్న డిజిటల్ కాలానికి అనుగుణంగా వస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) యుగాన్ని ఈ తరం విద్యార్థులు అందిపుచ్చుకుని భవిష్యత్తును అద్భుతంగా మలుచుకోవాలని జేఎన్టీయూ మాజీ వైస్ రాజీవ్ గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ రవికాంత్ పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సుకు జేఎన్టీయూ మాజీ వీసీ డాక్టర్ మురళీకృష్ణ ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం మరియు మార్గదర్శకత" అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచం డిజిటల్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా ప్రయాణిస్తోందని, రానున్న రోజుల్లో దీని ప్రాధాన్యత మరింత పెరగనుందని పేర్కొన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని దిశానిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రవికాంత్ మాట్లాడుతూ, తమ కాలేజీలో సరికొత్త విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. డిగ్రీలో ఏ బ్రాంచ్ తీసుకున్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొదటి సంవత్సరం నుంచే ా×, ప్రోగ్రామింగ్, డేటా సైన్స్ నేర్చుకోవడానికి వీలుగా ప్రతి ఒక్కరికీ సుమారు రూ. 80,000 విలువైన హై-కాన్ఫిగరేషన్ ల్యాప్‌టాప్‌ను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం దేశంలోనే ప్రఖ్యాత ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్లతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని, వారి ద్వారా ా×, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ కోర్సులపై ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల నైపుణ్యాలనుమెరుగుపరిచేందుకు ఇండస్ట్రియల్ విజిట్స్, హ్యాకథాన్ ప్రోగ్రామ్స్, ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్‌తో ప్రత్యేక ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రానున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగానికి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తమ కళాశాల అన్ని మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధంగా ఉందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రోగ్రామింగ్ రంగంలో రాణించాలని, పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని కళాశాల నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.

# కలెక్టర్, ఎమ్మెల్యే ల చే ఘన వ్యర్థాల నిర్వాహణ కేంద్ర ప్రారంభం...

### వర్చువల్ విధానంలో చంద్రబాబు ప్రారంభం



పెద్దాపురం, జూలై 18, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మున్సిపాలిటి పరిధి లో రూ. 4.06 కోట్ల తో సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ను వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. అలాగే పెద్దాపురం పట్టణంలో ఈ ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ సమక్షంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు కొబ్బరికాయలు కొట్టి, రిబ్బను కత్తిరించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి ఘనంగా ప్రాతభించారు. గుడివాడ, నందమూరి తారక రామారావు స్టేడియంలో జరుగుతున్న "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పెద్దాపురం కార్యక్రమం నకు వర్చువల్ విధానం లో పెద్దాపురం మున్సిపాలిటీ పరిధి లోని సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధీర ప్రసాద్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ లు పాల్గొని లైవ్ లో వీక్షించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దాపురం మునిసిపాలిటి లో ఆధునిక తడి, పొడిచెత్త ప్రాసెసింగ్ ప్లాంట్ ను రూ. 4.06 కోట్ల తో 1.6 ఎకరాలలో ఏర్పాటు చేస్తుండగా ఈ ప్లాంట్ రోజు వారీ ప్రాసెసింగ్ సామర్థ్యం 40 టన్నులతో "సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం" ను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ను అత్యంత ప్రాధాన్యత తో ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహిస్తోందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపరిశు భ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం."స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం అని ఆయన అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం 2026 జూలై మాసానికి "ప్లాస్టిక్ రహిత సుస్థిర పర్యావరణం" మరియు "వ్యూహాత్మక వ్యర్థాల నిర్వహణ" థీమ్‌తో కొనసాగుతోంది. ప్రతి నెలా మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం' గా పాటిస్తూ, తడి-పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం,1 నిమిషం-4 బిన్లు ప్రచారం,ఈ-వ్యర్థాల సేకరణ వంటి అంశాలకు ఈ నెలలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్, ఆర్ డి ఓ కృష్ణమూర్తి, పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, డిస్టిక్ పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఆఫీసర్ బ్రహ్మ తేజ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విలువలు లేని రాజకీయాలు చేయడం చంద్రబాబుకు అలవాటే

### కూటమి రెండేళ్ల వైఫల్య పాలనపై వైసీపీ సిద్ధం



కాకినాడ సిటీ జూలై 18 జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని మాజీ మంత్రి, తూర్పు గోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ అన్నారు. నైతిక విలువలు లేని రాజకీయాలు చేయడంలో సీఎం చంద్రబాబుకు తొలినాటి నుంచి అలవాటేనని వేణు విమర్శించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు నేతృత్వంలో వైసీపీ నేతలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల అనపర్తి నియోజకవర్గం రామవరం గ్రామంలో కూటమి నేతల దాడిలో గాయపడిన నందిక సత్యనారాయణను శనివారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఇళ్లకు వెళ్లి దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. శుక్రవారం తనతో పాటు అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆసుపత్రికి పరమర్శకు వస్తున్నామని తెలిసి పోలీసులు ద్వారా సత్యనారాయణను కాకినాడ తరలించారని ఆరోపించారు. కాకినాడ ఆస్పత్రిలో నామ మాత్రపు వైద్య సేవలు అందించి ఇంటికి పంపి వేశారన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రెండేళ్ల పాలనపై తాను బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని, ఆయన సవాల్ స్వీకరిస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గంలో భౌతిక దాడులు ఎక్కువయ్యాయని చెప్పారు. ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి, ఆయన కుమారుడు మనోజ్ రెడ్డిలు అనపర్తిలో ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు. తాము పరామర్శకు వస్తున్నాం అని తెలిసి సత్య నారాయణను పోలీసులు సహాయంతో ఆసుపత్రి నుంచి ఇంటికి బలవంతంగా పంపివేశారని తెలిపారు. నియోజకవర్గంలో పోలీసులను ఉపయోగించి దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఇదే విధమైన విధానాలు కొనసాగితే సహించేది లేదని హెచ్చరించారు. తొలుత వేణు, సూర్య నారాయణ రెడ్డిలు పరామర్శకు వెళ్తున్న సమయంలో అత్యసర విభాగం గేట్లు మూసి ఉండటంతో సెక్యూరిటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అదే విధంగా సత్యనారాయణకు అందుతున్న వైద్య సేవలుపై అత్యవసర మెడికల్ విభాగం హెచ్వోడి కె సత్యవాణిను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. అప్తలమాజీ, న్యూరో, ప్లాస్టిక్ సర్జరీ తదితర సూపర్ స్పెషాలిటీ వైద్యులు పరీక్షలు నిర్వహించారన్నారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగం వారు అడ్మిషన్ తీసుకుంటారని చెప్పారు. వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందించామని, మాత్రలు కూడా ఇచ్చామన్నారు. పెదపూడి వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నార్ల శ్రీనివాస్, యూత్ వింగ్ అధ్యక్షుడు నొక్కి వినోద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 750 మంది మహిళలకు పట్టు చీరలు ఉచితంగా పంపిణీ చేసిన కంబాల శ్రీనివాసరావు...



గోకవరంజూలై 18 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం మండలం గోపాలపురం, ఇటికాయలపల్లి గ్రామాలలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రకమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని రెండు గ్రామాలకు చెందిన 750 మంది మహిళలకు పట్టు చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. తొలిత కంబాల శ్రీనివాసరావు గారు గోపాలపురం గ్రామంలో డాక్టర బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావు గారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని పలు ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, అమ్మవారికి తొలి చీరను అందజేశారు. గోపాలపురం గ్రామంలో 300 మంది మహిళలకు పట్టు చీరలను ఉచితంగా పంపిణీ చేసారు. అనంతరం ఇటికాయల పల్లి గ్రామంలో గ్రామస్తులు, కమిటీ సభ్యులు, నాయకులు, మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఇటికాయల పల్లి గ్రామంలో 450 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ ఆలయానికి భారీగా భక్తులు...

పెద్దాపురం, జూలై 18, జి ఎస్ బి వార్త : పెద్దాపురం గ్రామదేవత శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయానికి శనివారం భారీగా భక్తుల తాకిడి జరిగింది. ఆషాడ మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఆలయంలో కాకినాడ, పెద్దాపురం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం హరినాధ రెడ్డి, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. వారికి ఆలయ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి అమ్మవారి చిత్రపటాలు, ప్రసాదాలను అందజేసి ఆలయ పండితులచే పండిత ఆశీర్వచనం అందించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకోగా వారికి ప్రత్యేక ప్రసాదలను అందజేశారు. ఆలయ సిబ్బంది, పలు శాఖల సిబ్బంది, వాలంటీర్లు భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందజేశారు.



# గణిత మహర్షి అవార్డ్ తో సాయి రామకృష్ణ కు సత్కారం



సామర్లకోట, జూలై 18, జి ఎస్ బి వార్త : మోడరన్ ఫౌండేషన్ విశిష్ట పురస్కారం 2026 లో భాగంగా స్థానిక రిటైర్డ్ హెడ్మాస్టర్ తోటకూర సాయిరామకృష్ణ కు "అభినవ రామానుజన్ గణిత మహర్షి" పేరిట అవార్డును కోన సీమ జిల్లా రామచంద్ర పురం కి చెందిన మోడరన్ విద్యాసంస్థల అధినేత డా.జి.వి రావు ఆయన స్వగృహం లో శనివారం అంద చేసి దుశ్శాలువతో ను మెమెంటో తోను సాయి రామకృష్ణ దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం లోను సామాజిక సేవ ద్వారా సాయి రామకృష్ణ చేస్తున్న సేవలకు గుర్తింపు గా తమ ఫౌండేషన్ ద్వారా ఈ విశిష్ట పురస్కారం అంద చేసి నట్లు తెలిపారు. ఈ అవార్డ్ తో తన పై మరింత బాధ్యత పెరిగిందని, విద్యార్థుల్లో గణితం పై ఆసక్తి కలిగించడానికి మరింత గా కృషి చేస్తానని సాయి రామకృష్ణ పేర్కొంటూ తన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంజెపీపిబీసీడబ్ల్యూ ఆర్ బాయ్స్ స్కూల్ లో విద్యార్థుల కు బుక్స్, నగదు పంపిణీ




కరప (జిఎస్ బి వార్త) : మండల కేంద్రం కరప లో శనివారం ఎంజేపీపి బీసీడబ్ల్యూ ఆర్ బాయ్స్ స్కూల్ గురుకుల పాఠశాల విద్యార్థుల కు సానా సతీష్ పౌండేషన్ ఆధ్వర్యంలో వేయి నోట్ బుక్స్ , 10వేల నగదు, పెన్నులు అందించారు.రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాలు తో ఆ ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, మేకా లక్ష్మణమూర్తి, సెక్రటరీ ముమ్మిడి వెంకటేష్,కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి నారయ్య ద్వారా పంపిణీ చేశారు. ఎంజేపీపి బీసీడబ్ల్యూ ఆర్ బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కే రామకృష్ణారావు, విద్యార్థులకు ఉపయోగపడేలా ఏదైనా ఖర్చు ఉంటే ఉపయోగపడతాయని 10,000 నగదు అందించారు. ఈ కార్యక్రమం లో కాకినాడ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజర్ దేవు వెంకటేశ్వరరావు, కరెడ్ల సురేష్ పేపకాయల తణుకులరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ 2.0 సూపర్ యాప్ ఆవిష్కరణకు తరలి వెళ్లిన గోకవరం వైసిపి నాయకులు.




గోకవరం: జూలై 18 జి స్ బి వార్త : వైయస్ వైయస్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగన్ 2.0 సూపర్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో జగన్ 2.0 సూపర్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోకవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శిలు అధిక సంఖ్యలో తరలివెళ్లి యాప్ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం సెక్రెటరీ దాసరి చిన్నబాబు, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు కాపు సంఘం అధ్యక్షులు సుంకర వెంకటరమణ, గోకవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టి యు సి ఉపాధ్యక్షులు నరాలశెట్టి నరసయ్య, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ విభాగం సెక్రెటరీ నున్నం రాంబాబు, కృష్ణుని పాలెం గ్రామ సర్పంచ్ రౌతు జోగేశ్వరరావు, గోకవరం మండలం మహిళా విభాగ అధ్యక్షులు కూరాకుల సుమంగళి, సిహెచ్ వెంకట పద్మరాజు రాజు, రాయి జోగారావు, తుమ్మల రాంబాబు, కసిరెడ్డి రామదుర్గం తదితరులు పాల్గొన్నారు.

# రమణక్కపేటలో ఈగల్ పల్లె బాట

యు కొత్తపల్లి జూలై 18 (జి ఎస్ బి వార్త )యుకొత్తపల్లి మండలం రమణక్కపేట గ్రామంలో నిర్వహించిన "ఈగల్ పల్లెబాట" కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు మరియు సమాజంపై కలిగే తీవ్ర దుష్పరిణామాల గురించి వివరించారు.ప్రదానంగా యువత గంజాయి,మత్తు పదార్థాలు మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వారిని మంచి మార్గంలో నడిపించాలనిసూచించారు.అలాగేమాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ -- 1972కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.గ్రామ ప్రజలు, మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ఈగల్ సిబ్బంది, ఏపీవో శ్రీ కొండలరావు గారు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు





# సినీ కబుర్లు

## బ్యూటీ కాదు... సెల్ఫ్ రెస్పెక్ట్ ముఖ్యం! ఆ హీరోయిన్ స్ట్రాంగ్ మెసేజ్

సినీ పరిశ్రమలో హీరోయిన్లపై ఉండే ఒత్తిడి గురించి నటి సమీరా రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు సమాజంలో ఒక కొత్త చర్చకు దారితీశాయి. కెరీర్ ప్రారంభంలో ఇండస్ట్రీ సృష్టించిన ఇన్సెక్యూరిటీ నుండి బయటపడటానికి, తనను తాను పూర్తిగా అంగీకరించడానికి ఆమెకు 40 ఏళ్ల వయసు దాటాల్సి వచ్చింది. 20 ఏళ్ల వయసులో సమాజం, కెరీర్ పెట్టే కృత్రిమ అందాల ఒత్తిళ్లకు లొంగిపోయే మహిళలు.. వయసు పెరిగే కొద్దీ మానసికంగా ఎంత స్ట్రాంగ్ అవుతారో చెప్పడానికి సమీరా జీవితమే ఒక పెద్ద ఉదాహరణ. బాహ్య సౌందర్యం కంటే 'ఆత్మగౌరవం' ముఖ్యమనే స్వేచ్ఛను సాధించడంలో వయసు ఒక ఆయుధంగా ఎలా మారుతుందో ఆమె మాటలు ద్వార తెలుస్తుంది. హిట్ కోసం రెండేళ్లు వెయిటింగ్.. ఇప్పుడు క్యూ కడుతున్నారా? హీరోల కంటే పొడవుగా ఉంటానని వంగి నడవడం: సమీరా రెడ్డి తన తొలి చిత్రం 'మైనే దిల్ తుజ్కో దియా' రోజులను గుర్తు చేసుకుంటూ.. తన సహజ రూపాన్ని మార్చడానికి ఇండస్ట్రీ ఎంత ఒత్తిడి తెచ్చిందో ఆవేదన వ్యక్తం చేశారు. మేకప్ ద్వారా ఆమె రంగును రెండు మూడు షేడ్స్ తెల్లగా మార్చేవారట. అంతేకాదు, తోటి హీరోల కంటే తాను పొడవుగా కనిపిస్తానేమో అని భయంతో నడుస్తున్నప్పుడు వంగి నడిచేదాన్ని అని ఆమె చెప్పారు. ఇక హీరో ఆధిపత్యం కోసం ఒక నటి తన సహజత్వాన్ని ఎంతగా చంపుకోవాల్సి వస్తుందో ఈ విషయాలు నిరూపిస్తున్నాయి. తన సహజ రూపం ఇండస్ట్రీకి సరిపోదనే అభద్రతాభావంతో సమీరా రెడ్డి ఏళ్ల తరబడి ప్యాడెడ్ బ్రాలు, బమ్ ప్యాడ్స్, రంగురంగుల కాంటాక్ట్ లెన్స్‌లు వాడాల్సి వచ్చింది. బరువు తగ్గిన తర్వాత కూడా నీ శరీరం సరిగ్గా లేదంటూ కాస్ట్యూమ్ డిజైనర్లు, మహిళా అసిస్టెంట్ డైరెక్టర్లు కూడా కామెంట్లు చేసేవారట. ఇక 20 ఏళ్ల వయసులో ఉండే అమాయకత్వం, కెరీర్ లో నిలదొక్కుకోవాలనే ఆరాటం వల్ల మహిళలు ఇలాంటి అవాస్తవిక బ్యూటీ స్టాండర్డ్స్ బందీలుగా మారిపోతుంటారు. 40లలో వచ్చే మానసిక బలం - వయసే ఒక ఆయుధం: సమీరా చాల కాలం దాదాపు 14 ఏళ్ల తర్వాత 'ఆఖరి సవాల్' చిత్రంతో హిందీ సినిమాలోకి రి ఎంట్రీ ఇవ్వనుంది. ఇక ఇప్పుడు తన 40ల వయసులోకి వచ్చాకే ఈ ఇన్-సెక్యూరిటీస్ నుండి బయటపడ్డానని స్పష్టం చేశారు. వయసు పెరగడం అనేది మహిళలకు కేవలం శారీరక మార్పు కాదు, అది ఒక మానసిక ఆయుధం. 40లలోకి అడుగుపెట్టాక సమాజం ఏమనుకుంటుందో అనే భయం పోయి, 'నేను ఎలా ఉంటే అలాగే ఉంటాను' అనే సెల్ఫ్ రెస్పెక్ట్, స్వేచ్ఛ మహిళల్లో పెరుగుతాయి. సమీరా రెడ్డి పంచుకున్న నిజాలు కేవలం సినిమా రంగానికే కాదు, సమాజంలోని ప్రతి మహిళకు వర్తిస్తాయి. రంగు, రూపు, పొడవుల కంటే కూడా తనను తాను ప్రేమించుకోవడం, ఆత్మగౌరవంతో బతకడం ముఖ్యం అనే స్ట్రాంగ్ మెసేజ్ ఆమె ఇచ్చారు. ఇక బాహ్య సౌందర్యం కోసం ఇతరుల అంచనాలకు లొంగిపోకుండా, మనసుకు నచ్చినట్టు స్వేచ్ఛగా బతికినప్పుడే మహిళలకు నిజమైన సాధికారత లభిస్తుంది అన్నది విశ్లేషకులు అభిప్రాయం.




## సినిమా అద్భుతమైన రంగం!




సినీ రంగం కమర్షియల్ వేదిక మాత్రమే కాదు .అదొక అద్భుతమైన ప్రపంచం అని సీనియర్ నటుడు జగపతి బాబు అభిప్రాయపడ్డారు. బయటి ప్రపంచంతో పోలిస్తే ఇక్కడ ఉండే కళాత్మకత, భావోద్వేగాలు మనిషిని భిన్నమైన కోణంలో ఆవిష్కరిస్తాయన్నారు. తన సుదీర్ఘ ప్రయాణంలో ఎదురైన అనుభవాలను విశ్లేషించుకుంటూ ఈ రంగం తనకు ఇచ్చిన గుర్తింపు, నేర్పిన పాఠాల గురించి ఎంతో స్పష్టంగా వివరించారు. జగపతి బాబు తెరిచిన పుస్తకం లాంటి వారు. ఆయన వ్యక్తిత్వం గురించి ఎంతో నిజాయితీగా మాట్లాడుతుంటారు. తనకు వ్యాపార మెళకువలు తెలియవని ఆ విషయంలో తానో బ్యాడ్ బిజినెస్ మ్యాన్ అని స్వయంగా అంగీకరించారు. సమాజంలో బతకడానికి అవసరమైన లౌక్యం ఎదుటివారి మనోభావాలను బట్టి మాట్లాడే నేర్పు తనకు లేవని ఈ లోపాలు వాస్తవ ప్రపంచంలో మనుగడ సాగించడానికి పెద్ద ఆటంకాలుగా మారుతాయని అభిప్రాయపడ్డారు. లౌక్యం లేని మనిషి బయటి సమాజంలో రాణించడం కష్టమని గ్రహించారు. మనుషుల స్వభావాలు, రాజకీయాలు, మాటతీరులోని వ్యత్యాసాలు తనకు అర్థం కాకపోవడంతో తెలిసిన సినిమా అనే సమాజంలోనే తలదాచుకోవడం సురక్షితమని నిర్ణయించుకున్నారు. తనకు తెలిసిన నటన అనే విద్యే ప్రాణవాయువుగా ..రక్షణ కవచంగా మారిందన్నారు. అదృష్టవశాత్తూ నటుడిగా నిరంతరం అవకాశాలు రావడం వల్లే తాను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఉండగలుగుతున్నానన్నారు. ఈ వృత్తి కేవలం జీవనోపాధిని మాత్రమే కాదని సమాజంలో గౌరవాన్ని కూడా తెచ్చిపెట్టిందన్నారు. దీంతో తాను నమ్మిన వృత్తికి వంద శాతం న్యాయం చేస్తున్నాననే తృప్తి ఆయన మాటల్లో కనిపిస్తుంది. సినిమా నటుడిగా ఉండటం గొప్ప వరం అని భావిస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా? ప్రజలు ఇచ్చే ఆదరణ, ఎవరి దగ్గరికి వెళ్లినా పనులు వెంటనే జరిగిపోయే వెసులుబాటు సాధారణ వ్యక్తులకు దక్కని విశేషాలు. ఇప్పటికీ మ్యాకప్ లేకుండానే కెమరా ముందుకు! నటుడిగా లభించే ఈ ప్రత్యేక గుర్తింపు వెనుక లక్షలాది మంది అభిమానుల ప్రేమాభిమానాలు ఉంటాయని ఆ ప్రేమను పొందే అవకాశం ఉండటమే నటుడిగా తాను సాధించిన గొప్ప విజయమన్నారు. వృత్తిపరమైన ఎదుగుదలతో పాటు, మనిషిగా తాను ఇంకా నేర్చుకుంటున్నానన్నారు. నిజాయితీగా ఉండటం వల్ల కొన్నిసార్లు నష్టపోయినా? అది ఇచ్చే మానసిక ప్రశాంతత మరేదానికీ సాటిరాదు. లౌక్యం లేని నైజంతోనే సినిమా అనే రంగుల ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తూ చిత్తశుద్ధితో ముందుకెళ్లడమే తన జీవన విధానం అని జగపతి బాబు మరోసారి నిరూపించుకున్నారు. అలాగే ఆయన కుమార్తె విదేశీయుడిని ప్రేమించడంతో? ఎంత మాత్రం నో చెప్పకుండా ప్రేమించిన అబ్బాయికే కుమార్తెనిచ్చి వివాహం చేసిన సంగతి తెలిసిందే.


## హిట్ కోసం రెండేళ్లు వెయిటింగ్.. ఇప్పుడు క్యూ కడుతున్నారా?




సినీ ఇండస్ట్రీలో టాలెంట్ ఒక్కటే సరిపోదు. దానికి తోడు సరైన విజయం అవసరమే. కొంతమందికి తొలి సినిమాతోనే స్టార్ డమ్ వస్తే, మరికొందరు హిట్ కోసం చాలా కాలం ఎదురుచూడాల్సి వస్తుంది. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే జర్నీ దాదాపు అలాంటిదే. వరుస అవకాశాలు వచ్చినా, సరైన కమర్షియల్ సక్సెస్ మాత్రం దూరంగానే నిలిచింది. అయితే తాజాగా వచ్చిన లెనిన్ ఆమెకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రిలీఫ్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన భాగ్యశ్రీ, తొలి చిత్రంతోనే తన అందం, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంది. సినిమా ఆశించిన రిజల్ట్ అందుకోకపోయినా, ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. దీంతో టాలీవుడ్ లో వరుస అవకాశాలు దక్కాయి. ఆ తర్వాత కింగ్‌డ మ్, కాంతా, ఆంధ్ర కింగ్ తాలూకా వంటి ప్రాజెక్టుల్లో నటించినా, ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయాయి. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో హీరోయిన్ల కెరీర్ పై ఎఫెక్ట్ పడుతుంది. కానీ భాగ్యశ్రీ విషయంలో పరిస్థితి భిన్నంగా కనిపించింది. వరుస రిజల్ట్స్ అనుకూలంగా రాకపోయినా, దర్శక నిర్మాతలు ఆమెకు అవకాశాలు ఇస్తూనే వచ్చారు. దీనికి ప్రధాన కారణం ఆమెపై ఉన్న నమ్మకమేనని టాక్ వినిపిస్తోంది. తెరపై ఆమె కనిపించే తీరు, పాత్రలకు సరిపోయే లుక్, నటనలో చూపిస్తున్న డెవలప్మెంట్ వంటి అంశాలు ఆమెకు ప్లస్ అయ్యాయని అంటున్నారు. అందుకే సినిమాల రిజల్ట్స్ తో సంబంధం లేకుండా కొత్త ప్రాజెక్టుల్లో ఆమె పేరు వినిపిస్తూనే వచ్చింది. ఇలాంటి సమయంలో విడుదలైన లెనిన్ సినిమా భాగ్యశ్రీ కెరీర్ లో కీలక మలుపుగా మారింది. ఆ చిత్రంలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో కూడా ఆమె పాత్ర గురించి పాజిటివ్ చర్చ సాగుతోంది. దీంతో కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటిగా కూడా తన స్టామినా నిరూపించుకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఆమె చేతిలో పలు చిత్రాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా యంగ్ హీరోలు, మీడియం రేంజ్ చిత్రాల దర్శక నిర్మాతలు భాగ్యశ్రీని తమ ప్రాజెక్టులకు పరిశీలిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. రెండేళ్లుగా సరైన హిట్ కోసం ఎదురుచూసిన హీరోయిన్ కు వరుస ఛాన్సులు వస్తున్నాయట. మరోవైపు శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న సేయోన్ చిత్రంతో భాగ్యశ్రీ కోలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. తెలుగు సినిమాలే తన ఫస్ట్ ప్రిఫరెన్స్ అయినప్పటికీ, ఇతర భాషల్లోనూ అవకాశాలు రావడం ఆమె కెరీర్ కు మరింత బలం చేకూర్చే అవకాశం ఉందని చెప్పాలి. ఏదేమైనా హిట్ కోసం రెండేళ్లుగా ఎదురుచూసిన భాగ్యశ్రీకి లెనిన్ విజయం కొత్త జోష్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. వరుస ఫ్లాపుల మధ్య అవకాశాలు కోల్పోకుండా ముందుకు సాగిన ఆమెకు, లెనిన్ మూవీ కెరీర్ లో టర్నింగ్ పాయింట్ గా మారుతుందా లేదా అన్నది రాబోయే చిత్రాల రిజల్ట్స్ పై ఆధారపడి ఉంటుంది. అయితే ప్రస్తుతం మాత్రం టాలీవుడ్ లో ఆమె పేరు మళ్లీ గట్టిగానే వినిపిస్తోంది.

## పోస్టర్‌కే ఈ రేంజ్ క్రేజ్...

రెబెల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఫౌజీ' ఇటీవల విడుదలైన ఈ సినిమా రిలీజ్ డేట్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ పోస్టర్ కేవలం లైకులు సాధించలేదు, ఇన్‌స్టాగ్రామ్‌లో 24 గంటల్లో ఏకంగా 5.33 లక్షల మంది దీన్ని షేర్ చేశారంటే క్రేజ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. పూర్తిగా భిన్నమైన రెండు ఇమేజ్‌లు ఉన్న కాంబో కలిసినప్పుడు మార్కెట్లో ఎలాంటి క్యూరియాసిటీ పుడుతుందో చెప్పడానికి ఈ క్రేజే ఒక నిదర్శనం. ఆ విశేషాలు చూద్దాం.. భిన్నమైన ధృవాల కలయిక - అసలైన మ్యాజిక్: ఈ సినిమాపై ఇంతటి భారీ హైప్ రావడానికి ప్రధాన కారణం దర్శకుడు, హీరోల జోనర్లే. హను రాఘవపూడి అనగానే మనకు గుండెను పిండేసే క్లాస్ లవ్ స్టోరీస్, సీతా రామం,అందాల రాక్షసి లాంటి సున్నితమైన ఎమోషనల్ డ్రామాలు గుర్తొస్తాయి. మరోవైపు ప్రభాస్ అంటేబాక్సాఫీస్‌ను షేక్ చేసే భారీ మాస్ ఇమేజ్, కటౌట్ గుర్తొస్తాయి. క్లాస్ ఎమోషన్స్ రాసే దర్శకుడు.. మాస్ రేంజ్ ఉన్న హీరోతో సినిమా చేస్తుండటంతో ఈ రెండు భిన్నమైన శైలుల కలయిక వెండితెరపై ఎలాంటి వండర్స్ సృష్టించబోతోందో అనే కుతూహలం అందరిలోనూ మొదలైంది. సాధారణంగా ప్రభాస్ సినిమా అనగానే భారీ ఫైట్లు, యాక్షన్ సీక్వెన్సులు ఆశిస్తారు. కానీ హను రాఘవపూడి సినిమా కాబట్టి ఇందులో ప్రేమకథకు, దేశభక్తి ఎమోషన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ రెండు ఎలిమెంట్స్ ప్రభాస్ మాస్ ఇమేజ్‌కు తోడైతే సినిమా జోనర్ ఏ రేంజ్‌లో ఉండబోతోంది అనే సస్పెన్స్ ప్రేక్షకుల్లో క్రియేట్ అయింది. ఈ క్యూరియాసిటీనే పోస్టర్ షేరింగ్స్ రూపంలో రికార్డులు సృష్టిస్తోంది. ఒక పోస్టర్ నచ్చితే లైక్ కొట్టడం కామన్. కానీ 24 గంటల్లో 5.33 లక్షల మంది ఇన్‌స్టాగ్రామ్‌లో దీన్ని షేర్ చేయడం అనేది ఇండియన్ సినిమా హిస్టరీలోనే ఒక అరుదైన రికార్డు. కేవలం అభిమానులే కాకుండా, సామాన్య సినీ ప్రేమికులు సైతం ఈ ఆర్ట్‌వర్క్‌ను తమ స్టేటస్‌లుగా పెట్టుకుంటున్నారు. ఇక మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తుండటం సినిమా రేంజ్‌ను మరో మెట్టు ఎక్కించింది. కేవలం ఒకే ఒక్క పోస్టర్‌తో దేశవ్యాప్తంగా ఇంతటి క్యూరియాసిటీని రేకెత్తించడం 'ఫౌజీ' టీమ్‌కే సాధ్యమైంది. హను రాఘవపూడి క్లాస్ మేకింగ్, ప్రభాస్ గ్లోబల్ మాస్ అప్పీల్ కలిసి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త వండర్స్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ విభిన్నమైన కాంబినేషన్ తెచ్చిన హైప్, డిసెంబర్ 3న థియేటర్లలో ప్రేక్షకులకు ఎలాంటి సరికొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Social Media Erupts With Joy as Vikram-1 Makes Historic success




Social media was flooded with reactions on Saturday after Skyroot Aerospace successfully launched Vikram-1, India's first privately developed orbital-class rocket, from the Satish Dhawan Space Centre, with leaders and citizens alike hailing the feat as a historic moment for the country's private space sector. Telangana Chief Minister Revanth Reddy congratulated the Skyroot Aerospace team, calling the launch a new pinnacle for India's space industry and entrepreneurial spirit.

"The launch of Vikram-1 represents a new pinnacle both for India's space industry and the limits of entrepreneurial possibilities. My compliments to the entire @SkyrootA team as they launch India's first private orbital launch. Your achievement reaffirms that in a New India and under the leadership of Hon'ble Prime Minister Shri @narendramodi Ji, the sky is not the limit-deep space is-for our innovators, investors and entrepreneurs," Reddy posted on X.

He noted that Vikram-1 is significant for several reasons, being India's first all-carbon composite orbital rocket powered by a 3D-printed engine. "Beyond enabling commercially viable satellite launches by the private sector, the mission is also testing technologies that could contribute to tackling the challenge of space debris," he said. Reddy also pointed out the symbolic timing of the launch. "That this launch comes exactly 46 years after the launch of India's pioneering SLV-3 makes it a fitting tribute to the generations of scientists and engineers who laid the foundation for today's achievements. India is rooting for Team Skyroot," he added.


"Liftoff of Skyroot Aerospace's Vikram-1 rocket at 12:05 PM IST from the First Launch Pad at SHAR! The era of commercial spaceflight has begun in India," ISRO Spaceflight posted. The Indian Embassy in Abu Dhabi also extended its congratulations to the Skyroot team over the successful mission. "A new achievement added to India's journey in the field of space! Congratulations to the @SkyrootA team on the successful launch of the Vikram-1 rocket, the first fully privately developed space launch vehicle in India. This achievement embodies India's leadership in innovation, entrepreneurship, and technological excellence," the Indian Embassy in Abu Dhabi posted.

## Egypt's 'Garbage City' Recyclers Reap Gains From Iran War Plastic Squeeze



Cairo : In the labyrinthine alleyways of Cairo's Garbage City, recycling specialist Peter Romany finds himself fielding calls from factories scrambling for plastic to plug supply shortfalls caused by the Iran war. The 25-year-old is among the hundreds of recyclers and manufacturers across Egypt benefiting from a war-driven surge in demand ever since the United States and Iran choked off the Strait of Hormuz -- a major shipping lane for the raw materials from which plastic is made. At the heart of the boom is the sprawling eastern Cairo settlement of Manshiyet Nasser, where generations of garbage collectors have built one of the world's most sophisticated informal recycling systems. "Before the war, we were the ones calling factories, trying to sell our material," Romany told AFP, standing beside towering bales of compressed plastic. "But after the war broke out, the factories started calling us. They'd ask: How much do you have? Can you deliver today? That never used to happen." The settlement handles more than a third of the capital's waste, according to government figures. Families live and work under the same roof, often separated from mountains of waste by little more than a staircase or curtain, exposing them to foul odours, plastic fumes and other health risks. Downstairs, men sort plastics, cardboard, paper, metals and glass into neat piles destined for workshops and factories. Upstairs, children pore over schoolbooks, mothers prepare lunch and television sets flicker in cramped living rooms, all against the constant background noise of shredders whining and baling presses pounding below. The smell of rubbish hangs heavy in the air as pickup trucks and handcarts crawl through narrow alleyways, unloading the day's collections while children weave between them chasing footballs. It's a well-oiled machine, kicked into overdrive by a war more than a thousand kilometres away. - Cash upfront - Romany specialises in recycled polyethylene, one of the world's most widely used plastics and a key ingredient in packaging. According to the pricing agency Independent Commodity Intelligence Services (ICIS), the Middle East is a major global supplier of polyethylene, with around 85 percent of its exports passing through the strait. Egypt imports around 40 percent of its raw plastic materials, mainly from Gulf countries, Europe, China and South Korea, according to the Chamber of Chemical Industries. Packaging and plastic prices have more than doubled for some products, three industry sources told AFP, pushing manufacturers towards locally recycled alternatives. Factories that would normally delay payment started putting down cash upfront "because they were so eager to secure material", said Rizq Yousif, who mainly recycles PET, the plastic widely used in beverage and food packaging. Yousif told AFP demand had tripled, while prices for some recycled plastics increased by up to 60 percent. - A temporary boom? - The disruption has been good for local business all along the value chain. "We have been in this business for 16 years," said Fayrouz El-Sayed, chief executive of Sadat City Chemical Fibre Factory, which produces polyester fibres from used plastic bottles. But only since the latest crisis have they managed to crack new markets as far away as Brazil, she said. Nesma El-Areef, senior marketing and sales manager at Uflex Egypt, which converts plastic waste into new packaging materials, said demand for the company's recycled products rose by up to 40 percent.

## Every Woman's Safety Is Our Priority: AP CM Naidu Andhra Pradesh



Amaravati: Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu said he was deeply disturbed by the alleged assault on a woman in Guntur. According to reports, the woman was allegedly stripped and assaulted during a dispute over a drinking water motor connection. Condemning the incident, Naidu said the humiliation of any woman is completely unacceptable and has no place in society. He said a criminal case has been registered, the accused has been arrested, and the party functionary allegedly involved in the incident has been suspended. Reaffirming his government's commitment to women's safety, Naidu said, "My government's commitment is unequivocal: the law will be enforced fairly and firmly, without fear or favour. No individual will receive protection on account of political affiliation. Every woman in Andhra Pradesh must have the confidence that her dignity and safety will always be protected.

## Two Youths Detained For Painting Sonam Wangchuk Portrait On Public Wall



Guwahati : Amid the growing support for activist Sonam Wangchuk, police on Saturday detained two youths for painting a portrait of activist Sonam Wangchuk on a public roadside wall without prior permission near Jyoti Bishnu Bhawan in Khanapara area of the capital city. The detained youths have been identified as Nakul Mili of Dibrugarh and Gaurav Singh of Dakshin Gaon in Guwahati. Informing that they were detained by a night patrolling team of Dispur Police after painting the portrait on the public wall, police said that prior permission is mandatory for painting on public or government property and that action was initiated as the artwork was created without authorisation.

The duo are also accused of violating the chief minister's directive against defacing public property. Police said that an FIR has been registered at Dispur Police Station under Case No. 524/26, and legal proceedings have been initiated against both individuals. Police however clarified that they would be released after being served notices to appear before the investigating officer, in accordance with legal procedure.

Meanwhile, a separate case has also been registered at Basistha Police Station in connection with paintings made beneath the Basistha Flyover. Police said that those involved in that incident would also be detained as part of the investigation. Guwahati police asserted that no one is permitted to paint or deface public or government property without prior permission and warned that strict action would be taken against such violations in the future.

In a related development the All Assam Students' Union (AASU) , the Students' Federation of India (SFI) and the Democratic Youth Federation of India (DYFI), Assam state committees, staged separate demonstrations in in Guwahati in support of activist Sonam Wangchuk. "It is strange that the government is unwilling to undertake a dialogue on the issue and does not want to be accountable. In a democracy, elected representatives are responsible for listening to the people. What is the problem in discussing the irregularities that took place in national examinations?" students leaders asked.

Rejecting attempts to portray the agitation as anti-national, students said, "Sonam Wangchuk is not anti-national. We, too, are not anti-national. We love this country and our land of Assam. We are demanding better education reforms and a better future for students." Drawing parallels with Assam, the spokesperson alleged that governments were increasingly prioritising corporate interests over people's concerns. "Instead of addressing the concerns of citizens, governments are working in the interests of big investors. Social activists are being arrested for raising issues related to land and people's rights. We stand with Sonam Wangchuk and cannot allow him to die. If something happens to him, the government will have to answer for it," he said. Senior journalist Maini Mahanta, who joined the protest, said Wangchuk's stature and contribution to society makes the government's silence deeply troubling.

## యదార్ధ హృదయంతో ఆర్థిక సహాయం చేయాలి

### కలెక్టరు కీర్తి చేకూరికి క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వినతి



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : ప్రమాదవశాత్తు మరణించిన పెద్దపాటి హేమంత్ (20), జశ్వంత్ ల కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మోసా అబ్రహం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని ఆమె చాంబర్లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధవిళేశ్వరం క్వారీ రోడ్డులో నివాసం ఉంటున్న పాస్టర్ పెద్దపాటి శేషు కుమార్, శాంతి అమృత వల్లి దంపతుల కుమారులు ధవిళేశ్వరం బ్యారేజి గోదావరి నది దగ్గర ఆడుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మునిగి మృతి చెందడం జరిగిందనీ తెలిపారు. అంతంత మాత్రంగానే జీవనం సాగిస్తున్న పాస్టర్ శేషు కుమార్ కుటుంబ అందొచ్చిన పిల్లలు అకాలంగా మృతి చెందడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాయని, దీనివలన వారి పోషణ కూడా కష్టంగా మారిందని దయార్ధ హృదయంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అబ్రహం కోరారు. గత ఏడాది కాకినాడ కు చెందిన ఎనిమిది మంది యువకులు ఇదే మాదిరిగా నీట మునిగి చనిపోతే ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసిందని, అదే విధంగా పెద్దపాటి శేషు కుమార్ కుటుంబానికి కూడా సహాయం చేసి ఆదుకోవాలని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరుపున కలెక్టరును కోరారు.

## రాజకీయ పార్టీ లకు అతీతంగా ముద్రగడ ఆశయ సాధనకు కృషి చేయాలి



కాకినాడ జూలై 18(జిఎస్ బి వార్త) : రాజకీయ పార్టీ లకు అతీతంగా మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆశయ సాధనకు కృషి చేయాలని కాపు నేతలు అన్నారు. శనివారం సాయంత్రం కాకినాడ కాపు కళ్యాణ మండపం లో ఆంధ్రా కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి యేసు దాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు జే ఏ సీ నేతలు యేసు దాస్, ఆకుల రామకృష్ణ, నల్లా విష్ణు మూర్తి, కల్వకొలను తాతాజీ లు మాట్లాడుతూ కాపు జాతి కోసం ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడ్డారని అన్నారు 1994 ఉద్యమంలో కాపు సాధన సమితి నేతలు తో పాటు భార్య పద్మావతి వద్ద సైనైడ్ గుళికలు ఉంచి ఉద్యమం చేశారని గుర్తు చేసారు. ముద్రగడ పోరాట ఫలితంగానే జీ ఓ 30, కాపు కార్పొరేషన్, విదేశీ విద్య ఇవన్నీ ముద్రగడ పోరాట ఫలితంగానే వచ్చాయని అన్నారు. ఆయన నీతి, నిజాయితీలు గుర్తించి ఎన్ టీ ఆర్ సైతం రెండో సారి పిలిచారని చెప్పారు. మండుటెండలో కిర్లంపూడి నుంచి తిరుపతి కీ సైకిల్ యాత్ర చేశారని చెప్పారు. లక్ష్య సాధన కోసం ప్రాణ త్యాగానికి సిద్ధం అయిన గొప్ప చరిత్ర కలిగిన ఉద్యమ కారుడు అని కొనియాడారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ 1978 లో ఎమ్మెల్యే లు అయిన వారంతా ఉన్నత స్థాయి పదవులు అనుభవించారని, ఆర్థికంగానూ స్థిరపడ్డారని అన్నారు. ముద్రగడ మాత్రం వారందరి కంటే ప్రజల్లో ఎంతో కీర్తి గడించారని అన్నారు. ముద్రగడ వ్యక్తిగతంగా ఎంతో నష్ట పోయినప్పటికీ, ఉద్యమం కొనసాగించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ అభిమానం, ఆప్యాయతలు, గౌరవానికి పెట్టింది పేరు ముద్రగడ అని చెప్పారు. ఆయన ఆశయాలు కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆరేటి ప్రకాష్, పేపకాయల రామకృష్ణ, రాగి రెడ్డి చంద్ర కళా దీప్తి, తోట రాజీవ్, నల్లా పవన్, దుగ్గన బాబ్జీ, చిట్నీ డి శ్రీనివాస్, బసవ ప్రభాకర రావు, బుర్ర అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధూమ్ర వారాహి అవతారంలో వారాహి అమ్మ



పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ బిక్కవోలు రోడ్డు నందు వెలసిన మామిడాడ అయ్యప్ప ఆలయంలో వారాహి అమ్మవారు గుప్త నవరాత్రులలో నాల్గవరోజు ఈ శీఘ్ర దేవతగా ప్రసన్న వదనంతో లలిత అమ్మవారి సర్వ సైన్యాధ్యక్షురాలు శిష్ట రక్షణ దుష్ట శిక్షణ కోసం అవతరించిన ధూమ్ర వారాహి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుండి అమ్మవారికి విశేషమైనటువంటి కుంకుమ పూజలు నిర్వహించారు. పందలపాక మరియు పరిసర గ్రామాల మహిళలచే లలితా సహస్రనామ పారాయణం, వారాహి మూల మంత్ర పారాయణం నిర్వహించారు. భక్తులకు విఆర్ మురళీకృష్ణ( ప్రత్యూష స్కూల్), సాయి కృష్ణ హోమ్ నీడ్స్ అధినేత సత్తిబాబు లు అన్న ప్రసాద వితరణ చేశారు. మణికంఠ ఆలయ ప్రాంగణం వారాహి అమ్మ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వారాహిమాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి లో మెగా వైద్య శిబిరం..

కోరుకొండ జూలై 18 (జి.ఎస్.బి వార్త) కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో శనివారం సాయిబాబా ఆలయం ప్రాంగణమునందు మెగా వైద్య శిబిరాన్ని చింతల కోమలి ఆధ్వర్యంలో నిర్వహించారు. బూరుగుపూడి కూటమి నాయకురాలు బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి చింతల కోమలి తన మామగారు చింతల వీర్రాజు పదకొండవ వర్ధంతి పురస్కరించుకుని బహుళ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లెనోరా దంత వైద్యశాల, అగర్వాల్ కంటి ఆసుపత్రి, జాబిల్లి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా ఈ మెగా వైద్య శిబిరంలో తమ సేవలను అందించారు . ఈ సందర్భంగా కోమలి మాట్లాడుతూ తన మామగారైనటువంటి చింతల వీర్రాజు 11వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. పంచాయతీ కార్మికులకు వస్త్రాలను అందజేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై ఆరోగ్య పరీక్షలను చేయించుకునే ఉచితంగా మందులను తీసుకున్నారు. రామాలయంలో భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## కాళ్ల వాపులను తగ్గించే సులువైన ఇంటి చిట్కాలు



ఎక్కువ సేపు నిలబడినా. ఎక్కువ గంటల పాటు కూర్చున్నా వెంటనే కాళ్ల వాపులు వచ్చేస్తుంటాయి. 40 ఏళ్లు దాటిన వారిలో ఈ సమస్య ఎక్కువగా కనబడుతుంది. ఈ ఇబ్బంది ఓసారి మొదలైందంటే తరచూ వస్తూనే ఉంటుంది. కాళ్లు విపరీతంగా వాపునకు గురవుతాయి. కాళ్లలో చర్మం గుంటలు పడుతుంది. విపరీతంగా నీరు వచ్చి చేరడం వల్ల ఇలా వాచినట్టుగా కనిపిస్తాయి. దీన్నే మెడికల్ పరిభాషలో ఎడీమా అంటారు. ఈ సమస్యను తగ్గించుకోడానికి ఎన్నో మందులు అందుబాటులో ఉంటాయి. అయితే..కేవలం మెడిసిన్స్ తోనే కాదు. కొన్ని జాగ్రత్తలతో కూడా ఈ ఇబ్బందిని తగ్గించుకోవచ్చు. మరి ఆ చిట్కాలేంటి. ఏం చేస్తే కాళ్ల వాపులు తగ్గుతాయో తెలుసుకుందాం. కాళ్ల వాపులు అనేది చాలా మందిలో కనిపించే సమస్య. ఎక్కువ గంటల పాటు ఎక్కువగా నిలబడే ఉద్యోగాలు చేసే వాళ్లు, లేదా ఒకే పొజిషన్ లో ఎక్కువ సమయం పాటు కూర్చుని పని చేసే వాళ్లలో ఈ ఇబ్బంది వస్తూ ఉంటుంది. ఇక అధిక బరువు ఉన్న వారిలోనూ కామన్ గా కనిపించే సమస్య ఇది. కాళ్లు, మడమల కండరాలలో ఎక్కువ మొత్తంలో నీరు చేరుకున్నప్పుడు ఇలా వాపులు వస్తాయి. అంటే..శరీరంలోని నీరు సరైన విధంగా బయటకు వెళ్లకపోవడం వల్ల వచ్చే ఇబ్బంది ఇది. చాలా సందర్భాల్లో ఇది హానికరం కాకపోవచ్చు. కానీ మరీ తరచూ వస్తున్నా, వాపునకు గురైన ప్రతిసారీ నొప్పి, అసౌకర్యంగా అనిపించినా వెంటనే అప్రమత్తం కావాలి. అయితే.. ఈ సమస్యను మందులతోనే కాకుండా కొన్ని చిన్న పాటి జాగ్రత్తలతోనూ పరిష్కరించుకోవచ్చు. అవేంటో వరుసగా తెలుసుకుందాం.

నిద్రపోయినప్పుడు కాళ్లను చక్కగా ఉంచుతారు. అలా కాకుండా కాళ్ల కింద దిండు పెట్టుకుని పాదాలు కాస్తంత పైకి లేచి ఉండేలా చూసుకోవాలి. దీన్నే ఎలివేషన్ అంటారు. అంటే..అలా పైకి లేపి ఉంచడం వల్ల ఎక్కువగా నీరు మొత్తం పాదాల్లోనే పేరుకుపోకుండా ఉంటుంది. ఈ నీరంతా కాళ్లలోనే ఉ ఒడకుండా అది క్రమంగా గుండె వైపునకు సరఫరా అయ్యేందుకు ఈ చిట్కా ఉ పయోగపడుతుంది. ఇక కూర్చున్నప్పుడు కూడా పూర్తిగా కాళ్లను వేలాడేసినట్టుగా కాకుండా కింద ఏదైనా స్టూల్ పెట్టుకుని దానిపైన కాళ్లు ఉంచాలి. ఇలా చేయడం వల్ల కూడా నీరు వచ్చి చేరడం అనేది తగ్గుతుంది. ఇక దీంతో పాటు సాక్స్ ద్వారా కూడా సమస్యను తగ్గించుకోవచ్చు. కంప్రెషన్ సాక్స్ అని మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. వీటిని తొడుక్కోవడం వల్ల రక్త సరఫరా మెరుగవుతుంది. అయితే వైద్యుల సలహా తరవాతే ఈ జాగ్రత్త పాటించాలి.

మసాజ్ ద్వారా కూడా ఎడీమాని తగ్గించుకోవచ్చు. తరచూ పాదాలను మసాజ్ చేయడం ద్వారా రక్త సరఫరా మెరుగవుతుంది. ముఖ్యంగా ఇన్ఫ్లమేషన్ తగ్గిపోయి నొప్పి నుంచి కాస్తంత రిలీఫ్ వస్తుంది. చేతులతో మసాజ్ చేసుకోవచ్చు. లేదా ప్రత్యేకంగా మసాజ్ రోలర్స్ అందుబాటులో ఉంటాయి. వాటితో మసాజ్ చేసుకున్నా సరిపోతుంది. లావెండర్ లేదా పెప్పర్ మింట్ ఆయిల్ లాంటి వాటితో మసాజ్ చేసుకుంటే ఇంకా ఎఫెక్టివ్ గా ఉంటుంది. ఈ ఆయిల్స్ లో ఉండే యాంటీ ఇన్ ఫ్లమేషన్ గుణాలు కీళ్ల వాపులు తగ్గిస్తాయి. నొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. అయితే..మసాజ్ చేసినప్పుడు మాత్రం గుండె వైపుగా అంటే..పాదాల్లో కింద నుంచి పై దిశగా మసాజ్ చేస్తే మంచిది. ఇలా చేయడం వల్ల నీరంతా సరైన విధంగా గుండె వైపునకు సరఫరా అవుతుంది. క్రమంగా వాపులు తగ్గిపోతాయి.

కాళ్లపై మరీ ఎక్కువగా ఒత్తిడి పడకుండా ఉండే వ్యాయామాలు చేయడం మంచిది. అంటే యోగా, వాకింగ్ లాంటివి బెటర్. సైక్లింగ్ చేసినా సరిపోతుంది. ఎక్కువ బరువులు మోసే వ్యాయామాలు మాత్రం చేయకూడదు. ఒకే చోట ఎక్కువ సేపు కూర్చోవడం నిలబడడం లాంటివి తగ్గించాలి. కాస్త కదలికలు ఉంటే తప్ప కాళ్ల వాపులు తగ్గవు. వాకింగ్ చేసేటట్టైతే ముందుగా కాస్తంత నెమ్మదిగా మొదలు పెట్టాలి. ఒకేసారి ప్రెజర్ పడేలా నడవడం అసలు మంచిది కాదు. దీంతో పాటు బాడీ ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండేలా చూసుకోవడం మంచిది. శరీరంలో అధికంగా ఉన్న నీటిని బయటకు పంపేందుకు నీళ్లతోనే పరిష్కారం చూసుకోవాలి. డీహైడ్రేట్ అయితే ఉన్న నీరంతా అలాగే ఉండిపోతుంది. ఫలితంగా వాపులు ఇంకా ఎక్కువయ్యే ముప్పు ఉంటుంది. అందుకే ఎక్కువగా నీరు తీసుకోవాలి. జ్యూస్ లు కూడా తాగుతుండాలి. ఆల్కహాల్, కఫైన్ డ్రింక్స్ పూర్తిగా అవాయిడ్ చేయడం మంచిది.

డైట్ విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. దీంతో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇవన్నీ ఇన్ ఫ్లమేషన్ ని తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగ్గా ఉండేలా చూస్తాయి. ఫిష్, నట్స్, సీడ్స్ తో పాటు ఆకు కూరలు తీసుకుంటే చాలా మంచిది. ఇక ఉప్పు వాడకాన్ని తగ్గించడం చాలా మంచిది. సోడియం ఎక్కువైతే శరీరంలో నీరు చేరడం ఎక్కువవుతుంది. [illegible]

## బాబోయ్ రోజూ టమోటాల్ని కూరల్లో వాడడం వెనుక ఇన్ని బెనిఫిట్స్

కూర, చారు, పచ్చడి, ఉప్మా, ఊరగాయ ఓయమ్మో ఒక్కటేమిటి ఎన్నో రకాలుగా టమాటల్ని మనం వంటల్లో వాడతాం. వీటిని వాడడం వల్ల కూరల్లో చక్కని పులుపుదనమే కాకుండా కూర ఎదుగుతుంది. అదే విధంగా, అచ్చంగా ఫ్రై మాత్రమే తినడం ఇష్టం లేని వారు టమాటలు వేసి వండితే ఆ కూరని చక్కగా అన్నంలోకి కలుపుకుని తింటారు. కొన్నిసార్లు ఏ కూరలు లేనప్పుడు లేదా నోరు బాలేనప్పుడు టమాటల్ని అచ్చంగా అలానే కూరలా వండుకుని బాగుందంటూ లొట్టలేసుకుని మరీ తింటారు. అబ్బా ఏంటండి ఈ టమాట గోల అనుకునేరు. టమాటలు తినడం అవసరమే కాదండి.. వీటిలోని పోషకాల గురించి తెలిస్తే కచ్చితంగా అత్యవసరం అంటారు. టమాటలు కేవలం రుచి మాత్రమే కాదు. వీటిలోని గుణాల కారణంగా ఎన్నో సమస్యల్ని దూరం చేస్తాయి. టమాటల్లో గుణాలు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని దూరం చేస్తాయి. అంతేకాకుండా ఇందులోని పోషకాలు రక్తపోటుని కంట్రోల్ చేస్తాయి. టమాటల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. అదే విధంగా, బ్రెయిన్ పనితీరుని కూడా తగ్గిస్తాయి. ముఖ్యంగా లైకోపీన్ కెరోటినాయిడ్ పిగ్మెంట్ అల్జీమర్స్ సమస్యని దూరం చేస్తుంది. ఇందులోని ఫైబర్ కారణంగా మలబద్ధకం, జీర్ణ సమస్యల్ని తగ్గిస్తాయి.

## బ్లాక్ కాఫీ చేదుగా ఉంటుందని ముట్టుకోవట్లేదా



కాఫీ తాగడం చాలా మందికి ఇష్టం. ఇష్టంగా తాగుతారు కూడా. ఈ కాఫీ తాగడం వల్ల మైండ్ రీఫ్రెష్ అవుతుంది. యాక్టివ్ అవుతుందని చాలా మంది ఉ దయం లేవగానే కాఫీ తాగుతారు. అయితే, అలాంటి వారు ఓసారి బ్లాక్ కాఫీ తాగి చూడండి. వాటి వల్ల వచ్చే లాభాలు అన్నీ ఇన్నీ కావు.

కొంతమంది కాఫీ ఆరోగ్యానికి మంచిది కాదంటే.. మరికొంతమంది కాఫీ తాగడం వల్ల కూడా హెల్త్ బెనిఫిట్స్ కూడా ఉన్నాయంటూ చెబుతారు. ఇది మనం తాగే పద్ధతిని బట్టి కాఫీ మోతాదుని బట్టి ఉంటుంది. అదే విధంగా, వారికి ఉండే ఆరోగ్య సమస్యల్ని బట్టి ఏ టీ, ఏ కాఫీ తాగాలనేది ఉంటుంది. ఇక నార్మల్ కాఫీ విషయంలో ఇన్ని ఉన్నాయి. కానీ, బ్లాక కాఫీ విషయంలో మాత్రం నూటికి 90 శాతం మంది ఎక్స్‌పర్ట్స్ మంచిదనే చెబుతారు. దీనిని తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలున్నాయని చెబుతారు. బ్లాక్ కాఫీ తీసుకుంటే బ్రెయిన్ హెల్త్, మెంటల్ హెల్త్ బాగుంటాయని రెగ్యులర్‌గా తీసుకుంటే అల్జీమర్స్, క్యాన్సర్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఇంకా ఎన్నో లాభాలున్నాయి. ముఖ్యంగా చక్కెర లేకుండా బ్లాక్ కాఫీ తాగితే మరిన్ని లాభాలు ఉన్నాయి. బ్లాక్ కాఫీ తాగితే మెమొరీ పవర్ పెరుగుతుంది. బ్లాక్ కాఫీ తాగేవారు మతిమరుపు వంటి సమస్యలు అంత త్వరగా రావు. బ్రెయిన్ పనితీరు పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చక్కెర లేకుండా బ్లాక్ కాఫీ తాగితే శారీరక పనితీరు పెరుగుతుంది. ముఖ్యంగా వర్కౌట్ వంటివి చేసేవారు తాగితే యాక్టివ్‌గా ఎక్సర్‌సైజెస్ చేస్తారు. రెగ్యులర్‌గా ఇలా బ్లాక్ కాఫీ తాగితే చాలా మంచిది.

చక్కెర లేకుండా బ్లాక్ కాఫీ తాగితే లివర్ హెల్త్ కూడా బాగుంటుంది. కాఫీ తాగేవారితో పోలిస్తే తాగనివారికి ఎక్కువగా లివర్ ప్రాబ్లమ్స్ వచ్చినట్లు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కాఫీ, అందులోని గుణాలు లివర్ పనితీరుని మెరుగ్గా మారుస్తుంది. అందుకే, లివర్ హెల్దీగా ఉండాలంటే కచ్చితంగా బ్లాక్ తాగాల్సిందే.

మరికొన్ని అధ్యయనాల ప్రకారం కాఫీ తాగితే టైప్ 2 డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ప్యాంక్రియాటిక్ బీటా కణాలని బ్యాలెన్స్ చేస్తుంది. ఇవి ఇన్సులిన్‌ని ఉత్పత్తి చేసి రక్తంలో చక్కెరస్థాయిలను సాధారణంగా చేస్తాయి. కాబట్టి, షుగర్ ఉన్నవారు, డయాబెటిస్ రావొద్దనుకునేవారు బ్లాక్ కాఫీ రెగ్యులర్‌గా తీసుకోండి.

బ్లాక్ కాఫీ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. ఇందులోని గుణాల కారణంగా గుండె సమస్యలు, హార్ట్ ఫెయిల్యూర్, స్ట్రోక్ వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ గుండె సమస్యలు రాకుండా ముందునుంచే గుండెని ఆరోగ్యంగా కాపాడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం కెఫిన్ బాడీ వెయిట్, బాడీ మాస్ ఇండెక్స్, బాడీలోని కొవ్వు ద్రవ్యరాశిని తగ్గిస్తుంది. కెఫిన్ థర్మోజెనిసిస్‌ని పెంచుతుంది. ముఖ్యంగా, ఎక్కువగా కేలరీలని బర్న్ చేస్తుంది. దీంతో నార్మల్‌గా ట్రై చేసినప్పుడు కంటే బ్లాక్ కాఫీని తాగినప్పుడు త్వరగా బరువు తగ్గుతారు. కొన్ని అధ్యయనాల ప్రకారం బ్లాక్ కాఫీ తీసుకున్నవారు ఎక్కువరోజులు జీవించినట్లు తెలుస్తోంది. దీనికి కారణంగా బ్లాక్ కాఫీ తాగడం వల్ల చాలా రకాల సమస్యలు తగ్గుతాయి. దీంతో ఎక్కువరోజులు బ్రతుకుతారని తెలుస్తోంది. బ్లాక్ కాఫీలో పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి బాడీలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్స్ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అంతేకాకుండా ఇందులోని కెఫిన్ ఏజింగ్ సైన్స్ రాకుండా హెల్ప్ చేస్తుంది.

## యాక్నే, ముఖంపై మచ్చలు తగ్గేందుకు ఒక్క ఆయిల్ చాలు



యాక్నే, మొటిమలు, మచ్చలు ఇవన్నీ కూడా రెగ్యులర్ ప్రాబ్లమ్స్. వీటిని తగ్గించుకునేందుకు ఏవేవో ప్రయత్నించి విసిగిపోయినవారు ఓ సారి చక్కగా నేచురల్ ప్రోడక్ట్ అయినా టీట్రీ ఆయిల్‌ని వాడి చూడండి. దీనిని వాడడం వల్ల మీ ముఖంపై నల్ల మచ్చలు, మొటిమలు చాలా వరకూ తగ్గుతాయి. ముఖ్యంగా, టీట్రీ ఆయిల్ వాడడం వాడడం వల్ల నల్లమచ్చలు చాలా వరకూ తగ్గుతాయి. దీంతోపాటు గాయాలు కూడా త్వరగా తగ్గుతాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా అన్ని చర్మ రకాలపై ఇది అద్భుతంగా పనిచేస్తుంది. దీనిని వాడడం వల్ల చర్మ సమస్యల్ని తగ్గించుకోవచ్చు. టీట్రీ ఆయిల్ రాయడం వల్ల యాక్నే సమస్య తగ్గుతుంది. దీనిలోని గుణాలు యాక్నేకి కారణమయ్యే బ్యాక్టీరియాని చంపుతుంది. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రాపర్టీస్ చర్మం ఎర్రబడడం, వాపు వంటి యాక్నే కారణంగా వచ్చే సమస్యల్ని దూరం చేస్తుంది.

టీట్రీ ఆయిల్ డార్క్ స్పాట్స్‌ని తగ్గించేందుకు వాడొచ్చు. దీని ప్రభావం కారణంగా మచ్చలు, గాయాలు త్వరగా తగ్గుతాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు డార్క్ స్పాట్స్‌ని తొలగించి చర్మాన్ని క్లీన్ అండ్ క్లియర్‌గా చేస్తుంది. దీని వల్ల హైపర్ పిగ్మంటేషన్ తగ్గి చర్మం టోన్ అవుతుంది. అంతేకాకుండా, స్కిన్ బ్రైట్‌గా కనిపిస్తుంది. ముందుగా ఓ బౌల్‌లో కొద్దిగా టీట్రీ ఆయిల్ దానికి పదింతల జొజొబా ఆయిల్ లేదా కొకనట్ ఆయిల్ తీసుకోండి. రెండింటిని బాగా మిక్స్ చేయండి. దీనిని సమస్య ఉన్న చోట కాటన్ సాయంతో రాయండి. ఇది మీకు పడుతుందో లేదో ఓ సారి ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. టీట్రీ ఆయిల్ మనకి యాక్నేని తగ్గించే ఓ మందులా పనిచేస్తుంది. అయితే, ఎక్కువగా రాస్తే కచ్చితంగా స్కిన్ డ్రైగా మారి ఇరిటేట్ అవుతుంది. కాబట్టి, తక్కువ పరిమాణంలోనే రాయాలి. అదే విధంగా, మంచి స్వచ్ఛమైన టీట్రీ ఆయిల్‌ని మాత్రమే వాడండి. మార్కెట్లో చాలా వరకూ కల్తీవి అమ్ముతారు. వాటిని వాడకపోవడమే మంచిది. టీట్రీ ఆయిల్‌ని కొన్ని చుక్కలు ఫేస్ వాష్, మాయిశ్చరైజర్‌లో కలిపి రాయొచ్చు. అయితే, తక్కువ పరిమాణంలోనే రాయాలి. రాత్రిపూట మాయిశ్చరైజర్‌లో ఓ చుక్క పరిమాణంలో కలిపి రాసి ఉదయాన్నే క్లీన్ చేస్తే మంచిది.

